విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.04-08-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.

1/79 - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.వో.యం.యస్. నెం: 88 యం.ఏ.అండ్ యు.డి. డిపార్టుమెంటు, తేది: 05-03-2011లో స్థానిక సంస్థలలో హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ (అసెస్‌మెంటు ఆఫ్ ప్రాపర్టీ టాక్స్) రూల్సు, 1990 ప్రకారము ఆస్తి పన్ను రివిజన్ చేసి పూర్తి స్థాయిలో అమలుపరచుటకు ప్రతిబంధకముగా ఉన్నటువంటి రూలు నెం: 9, 10 మరియు 11లలో (టాక్స్ రివిజనుపై విధించిన గరిష్ట స్థాయికి సంబంధించినవి) తొలగించుచూ ఇచ్చిన ఉత్తర్వులు విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు రిజల్యూషన్ నెం: 60, తేది: 17-03-2011లో రికార్డు చేయబడినది.

జి.వో.యం.యస్. నెం: 107 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంటు (టి.సి.) డిపార్టుమెంటు, తేది: 26-03-2011లో అన్ని మునిసిపాలిటీలలోను మరియు కార్పోరేషన్‌లలోను ఆస్తి పన్ను రివిజను చేయుటకుగాను **'ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రాపర్టీ టాక్స్ బోర్డు'** ను ఏర్పాటు చేయుచూ ఉత్తర్వులు జారీ చేసియుండి మరియు జి.వో.యం.యస్. నెం: 117 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంటు (టి.సి1) డిపార్టుమెంటు, తేది: 30-03-2011లో సదరు ప్రాపర్టీ టాక్స్ రివిజను చేయుటకుగాను 'వర్కు ప్లాను'ను ఆమోదించియున్నారు. సదరు జి.వో.లను కౌన్సిలు రిజల్యూషన్ నెం: 64, తేది: 05-05-2011లో రికార్డు చేయడమైనది.

ప్రభుత్వము వారి వర్కు ప్లాను ప్రకారము **'నివాస భవనముల'**కు ది.01-04-2002లో ఆస్తి పన్ను రివిజను చేసి పెంచిన పన్ను 75% నకు రిస్ట్రిక్ట్ చేసి అమలుపరచిన భవనముల జాబితాను మరియు నివాసేతర భవనములకు ది.01-10-2007లో ఆస్తి పన్ను రివిజను చేసి పెంచిన పన్ను CAP 50% నకు రిస్ట్రిక్ట్ చేసి అమలుపరచిన భవనముల జాబితాలను ప్రాతిపధికగా తీసుకొని వెరిఫైచేసి ది.01-04-2011 నుండి పూర్తి స్థాయిలో అనగా సదరు నిర్దిష్ట శాతముగా నిర్ణయించిన శాతమును(నివాస గృహములకు 75% మరియు నివాసేతరములకు 50% ) restriction ను తొలగించి వాస్తవముగా వచ్చిన ఆస్తి పన్నును అమలుపరచవలసినదిగాను, ఇందు నిమిత్తమై ది.30-06-2011లోపు పెంచిన పన్నుతో స్పెషల్ నోటీసులు జారీచేయవలసినదిగాను తదుపరి సదరు పన్ను పెంపుపై వచ్చిన అభ్యంతరములను ది.31-07-2011లోగా పరిష్కరించవలసినదిగాను తెలియచేసినారు.

ఈ విషయములో కౌన్సిలు వారికి తెలియచేయునది ఏమనగా, విజయవాడ నగరపాలక సంస్థలో ది.01-04-2001 నుండి మొట్టమొదటిసారిగా జోనల్ విధానములో ప్లింత్ ఏరియా ప్రాతిపధికగా ఆస్తి పన్ను మదింపు విధానమును అమలుపరచడమైనది. దీనికి ముందుగా ప్రతి చదరపు మీటరుకు సాంవత్సరిక అద్దె రాబడి ప్రాతిపధికన జోనల్ వారీగా మరియు ప్రాంతాల వారీగా నిర్ణయించుచూ, ది.22-09-2001 నుండి గల గెజిట్ నోటిఫికేషన్ మరియు దీనిపై వచ్చిన అభ్యంతరములను పరిగణనలోనికి తీసుకొని ది.20-10-2001గల తుది నోటిఫికేషన్ జారీ చేసి దాని ప్రకారమే నివాస భవనములకు మరియు నివాసేతర భవనములకు ఆస్తి పన్ను విధించడమైనది. సదరు పన్ను విధించు సమయములో రివిజనుపై ఏ విధమైన గరిష్ట పరిమితిని విధించియుండక తుది నోటిఫికేషనులో సూచించబడిన రేట్ల ప్రకారమే పన్ను విధింపు జరిగినదని తెలియచేయడమైనది.

అదే విధముగా ది.01-10-2007 నుండి జోనల్ విధానములో ప్లింత్ ఏరియా ప్రాతిపధికగా ఆస్తి పన్ను ప్రతి చదరపు మీటరుకు సాంవత్సరిక అద్దె రాబడిని రివైజు చేయుచూ, ది.08-09-2007న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయడమైనది. దానిపై వచ్చిన అభ్యంతరములన్నియూ పరిగణనలోనికి తీసుకొని, ది.29-09-2007 తుది నోటిఫికేషన్ గెజిట్ నెం:183/2007 ప్రకారము జారీచేసి సదరు నోటిఫికేషన్ ప్రకారము నివాస భవనములకు మరియు నివాసేతర భవనములకు ప్రతి చదరపు మీటరుకు నెలకు అద్దె విలువన నిర్ణయించడమైనది. ఆ సమయములో ప్రభుత్వము వారు జి.వో.యం.యస్. నెం: 635 యం.ఏ. అండ్. యు.డి. డిపార్టుమెంటు, తేది: 27-08-2007లో అసెస్‌మెంటు పుస్తకములను (లెవీ ఆఫ్ ప్రాపర్టీ టాక్స్) పూర్తిగా రివైజు చేయవలసినదిగాను, సదరు సవరించిన రేట్ల ప్రకారము నివాసేతర భవనములకు మాత్రమే సవరించిన రేట్లు ది.01-10-2007 నుండి అమలుపరచవలసినదిగాను, తదుపరి జి.వో.యం.యస్. నెం: 864 యం.ఏ.అండ్.యు.డి. డిపార్టుమెంటు, తేది: 26-11-2007 ప్రకారము పెంచిన ఆస్తి పన్ను ది.30-09-2007 లో ఉన్న పన్ను పై 50%నకు మించకుండా ది.01-10-2007 నుండి నివాసేతర భవనములకు మాత్రమే వర్తింపచేయవలసినదిగాను

ఆదేశించియున్నారు. ఆ ప్రకారము ది.01-10-2007 నుండి రివిజను చేసిన రేట్ల ప్రకారము నివాసేతర భవనములకు మాత్రమే ఆస్తి పన్ను రివైజు చేసి అమలుపరచబడుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించినంత వరకు ప్రభుత్వము వారు జారీ చేసిన పై జి.వో.లలోని ఆదేశములను పరిగణనలోనికి తీసుకొని **"నివాస భవనములకు"** ది.01-04-2001లో టాక్స్ పెంపుదలపై ఏ విధమైన గరిష్ట పరిమితి విధించబడియుండనందున సదరు ఉత్తర్వులు అమలుపరచుట ఆవశ్యకత లేదు. కానీ మిగతా స్థానిక సంస్థలలో ది.01-04-2002 నుండి ప్రాపర్టీ టాక్స్ రివైజ్ చేయబడినది అనగా విజయవాడ నగరపాలక సంస్థలో ఒక సంవత్సరము ముందుగా టాక్స్ రివైజ్ చేయబడుటచేతను మరియు టాక్స్ పెంపుదలపై గరిష్ట పరిమితి ఏమియూ విధించకుండా నేటి వరకు 2001లో నోటిఫై చేసిన యం.ఆర్.వి. పై టాక్స్ నిర్ణయించి వసూలు చేయబడుచున్నందున, సదరు విషయమును ప్రభుత్వము వారికి ఈ ఆఫీసు లేఖ ఆర్.సి. నెం:2 / పి.టి.ఆర్.సి. / 2011, తేది: 05-05-2011లో నివేదించి ఈ విషయములో ఏ విధముగా వ్యవహరించవలయునో తగు సూచనలు ఇవ్వవలసినదిగా కోరడమైనది. అందుపై ప్రభుత్వము వారి మెమో నెం:11173 / టిసి1 / 2011, ది.13-06-2011లో నివాస భవనములపై ది.01-04-2002 నుండి పెంపుదల అమలు ఆవశ్యకత రాదని (Does not arise) తెలియచేసినారు.

సదరు వివరణ ప్రకారము మరియు ప్రభుత్వము వారు జి.వో.యం.యస్. నెం:117లో నిర్దేశించిన షెడ్యూలు ప్రకారము ది.30-06-2011లోపు మొత్తము భవనములకు పున: పరిశీలించి స్పెషల్ నోటీసులు జారీ చేయవలసియున్నది. అందుచేత ది.01-10-2007లో అన్ని భవనములకు రేట్లు రివైజు చేసి గెజిట్ నోటిఫికేషన్ చేసిననూ **నివాసేతర భవనములకు** మాత్రమే నోటిఫై చేసిన మంత్లీ రెంటల్ వాల్యూ ప్రకారము టాక్స్‌ను నిర్ణయించి హెచ్.యం.సి. యాక్టు 1955, సెక్షను 214 మరియు 215 ప్రకారము **'వార్డు అసెస్‌మెంటు రిజిష్టర్లు'** తయారుచేసి, సర్కిల్ కార్యాలయములలో భవన యజమానులు వారికి సంబంధించిన వారు కానీ లేదా ఇతర యాజమానుల బిల్డింగులకు ఎంత పన్ను నిర్ణయించినది తెలుసుకొనుటకు లేక పరిశీలించుకొనుటకు అందుబాటులో ఉంచడమైనది. ఆ ప్రకారముగా 2011-2012/1 (మొదటి అర్ధ సంవత్సరము)నకు ప్రాపర్టీ టాక్స్ నిర్ణయించుచూ **స్పెషల్ నోటీసులు** జారీచేయుచూ టాక్సు మదింపుపై అభ్యంతరములను 15 రోజుల లోపల లిఖిత పూర్వకముగా దరఖాస్తు చేసుకొనవచ్చునని తెలియచేయడమైనది.

ఈ విషయములో కౌన్సిలు వారికి ఇంకనూ తెలియచేయునది ఏమనగా పైన పేర్కొనబడిన 25,317 నివాసేతర భవనములకు సంబంధించిన అసెస్‌మెంటులకుగాను 21,272 అసెస్‌మెంట్లు మాత్రమే లోగడ 50 శాతము సీలింగు విధించిన పరిమితిని తీసివేయుట / తొలగించుట వలన పన్ను పెరిగినదనియూ, మిగతా 4,045 అసెస్‌మెంట్లు గల భవనములు ది.01-10-2007 తరువాత పన్ను విధించబడినందున వాటిపై పూర్తి స్థాయిలో పరిమితి లేకుండా పన్ను వసూలు చేయబడుచున్నదని తెలియచేయుచూ సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులను అమలుపరచుట వలన విజయవాడ నగరపాలక సంస్థకు ఆస్తి పన్ను రూపేనా 2011-2012/1 (మొదటి అర్ధ సంవత్సరము)నకు ఎంత ఆదాయము సమకూరినది అన్న సమాచారమును ఈ క్రింద పేర్కొనుచూ కౌన్సిలు వారికి తెలియచేయడమైనది.

| Nature of Assessment | No.of Assessment | Demand before implementation of 2007 MRV Rates | Demand after removal of cap i.e., 50% | Net Demand increased per half year |
|---|---|---|---|---|
| **Residential Assessments** | **1,46,960** | **7,88,39,672** | **7,88,39,672** | **-Nil-** |
| **Non-Residential Assessments** | **25,317** | **16,25,11,977** | **22,79,47,187** | **6,54,35,210** |
| **Total** | **1,72,277** | **24,13,51,649** | **30,67,86,859** | **6,54,35,210** |

(ఆర్.సి.ఎ1-114302/2011)

2/80 - విజయవాడ పట్టణము ఉత్తర వైపు గల ప్రాంతము అజిత్‌సింగ్ నగర్ మరియు రామక్రిష్ణాపురంల మధ్య నున్న హౌరా-చెన్నై రైల్వే ట్రాకు వల్ల దక్షిణ బాగపు ప్రాంతము నుండి విడిగాయున్నది.

సదరు ఉత్తర వైపునకు వెళ్ళుటకు ఒకే ఒక ఫ్లై ఓవర్ బ్రిడ్జి మాత్రమే యుండుట వల్ల దక్షిణము నుండి ఉత్తర వైపునకు అజిత్‌సింగ్‌నగర్, పాయికాపురం మరియు నూజివీడు తదితర ప్రాంతములకు వెళ్ళు వాహనముల వల్ల సదరు ఫ్లైఓవర్‌పై రద్దీ ఎక్కువగా యుండి తరచూ ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదములు జరుగుచున్నవి. సదరు ప్రమాదములు ఎక్కువగా పాదచారులవల్ల, ఆటోలు, మరియు చిన్నతరహా వాహనముల వల్ల జరుగుచున్నట్లుగా గుర్తించడమైనది.

సదరు ప్రమాదములను నివారించి దక్షిణ భాగము నుండి ఉత్తరము వైపుగా సాఫీగా ట్రాఫిక్ రాకపోకలుచేయుటకు సదరు ప్రాంత నివాసితుల కోరిక మేరకు మరియూ శ్రీ మల్లాది విష్ణువర్దన్, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు వారి సూచన ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ వారు ప్రత్యామ్నాయ ఏర్పాటులు చేయుటకుగాను సింగ్‌నగర్ ఫ్లైఓవర్ ప్రక్కన రైల్వే గేటు వద్ద రోడ్ అండర్ బ్రిడ్జిని నిర్మించుటకుప్రతిపాదించడమైనది. ఈ బ్రిడ్జి నిర్మించుటకు రైల్వేశాఖ వారి అనుమతి కోరడమైనది. సదరు రైల్వే డిపార్టుమెంటు వారు ఈ రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మించుటకు సుమరుగా రూ.3,75,00,000/- వ్యయము అగునని తెలియజేసియున్నారు. సెంటేజ్ చార్జీలుగా రూ.7,50,000/- చెల్లించవలసినదిగా కోరియున్నారు.

కావున ప్రస్తుత సింగ్‌నగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ప్రమాదములు నివారణకు మరియూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకుగాను లైట్ వెహికల్స్, సైకిల్సు, రెండు చక్రముల వాహనములు మరియు పాదచారులు ప్రయాణించుటకు అనువుగా సింగ్‌నగర్ ఫ్లైఓవర్ ప్రక్కన రైల్వే గేటు వద్ద రైల్వే శాఖ వారి అనుమతితో రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మించుటకు నిర్ణయించుటమైనది. సదరు రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణమునకు అగు అంచనా వ్యయము రూ.3,75,00,000/-లలో 50% వ్యయము ప్రజా ప్రతినిధుల నియోజకవర్గ అభివృద్ది నిధుల నుండి అనగా ఎ.సి.డి.పి., యం.పి. లాడ్స్ మరియు యం.యల్.సి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి పొందుటకు ప్రతిపాధించగా ఈ 50% నిధులలో శ్రీ మల్లాది విష్ణువర్ధన్ విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ శాసన సభ్యులుగారు ముందస్తుగా రూ.50 లక్షలను తమ నియోజకవర్గ అభివృద్ది నిధుల నుండి మంజురు చేయుటకు హామీ ఇచ్చియున్నారు. మిగిలిన 50% మొత్తము అనగా (రూ.1,87,50,000/- + 7,50,000/-) రూ.1,95,00,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి పొందుచు సింగ్‌నగర్ ఫ్లైఓవర్ ప్రక్కన రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మించుటకుగాను ఆమోదము కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ11- 112873/2011.)

3/81- ప్రధాన కార్యదర్శి, కృష్ణా జిల్లా రచయితల సంఘం ది.29.7.11గల లేఖలో తెలుగు వారి సాంస్కృతిక రాజధానిగా వాసికెక్కిన విజయవాడ నగరంలో తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణోద్యమంలో భాగంగా, తెలుగు ప్రజల ఐక్యతను ప్రతిఫలించే విధంగా నగరంలోని ఈ క్రింద తెలిపిన ముఖ్య కూడళ్ళలో ఒకచోట తెలుగు తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించుటకు అనుమతించవలసినదిగా కోరివున్నారు.

1. తుమ్మలపల్లి కళాక్షేత్రం ఎదురుగా రోడ్డు మీదకు కనిపించే విధంగా రెండు గేట్లకూ మధ్యన విగ్రహం వరకూ ప్రహరీ గోడను తొలగించి అక్కడ నెలకొల్పటం.
2. ఏలూరు రోడ్డులో అప్సరా ధియేటర్ వద్ద గల నాలుగు రోడ్ల కూడలిలో అనువైన చోట ట్రాఫిక్ అవాంతరం లేకుండా నెలకొల్పటం.
3. పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి పోలీస్ కంట్రోల్ రూముకు వచ్చే వంతెనల మూలమీద పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వైపున నెలకొల్పటం.

4. బందరు లాకుల దగ్గర రామమోహన గ్రంధాలయం ఎదురుగా డివైడర్ కటింగ్ ఉన్న చోట ట్రాఫిక్‌కు అవాంతరం లేకుండా నెలకొల్పటం.

ఇందుపై తెలియచేయునది, పైన తెలిపిన ప్రదేశముల ప్రకారం ఈ క్రింది రిమార్కులు వుంచడమైనది.

1. ప్రతిపాదన బాగున్నప్పటికి ఇప్పటికే తుమ్మలపల్లి కళాక్షేత్రం విగ్రహాలతో నిండియున్నది. కావున పరిశీలించి తగు నిర్ణయము తీసుకోవలసియున్నది.
2. ఏలూరు రోడ్డులో చాలా ట్రాఫిక్ వుండే స్థలం కావున సిఫార్స్ చేయుటకు వీలుపడదు.
3. ప్రముఖ ప్రదేశం కాదు, కావున సిఫార్స్ చేయుటకు వీలుపడదు.
4. రామమోహన లైబ్రరీ ఎదురుగా రోడ్డు డివైడర్ వద్ద కాకుండా రామమోహన లైబ్రరీ నిర్వాహకులు అంగీకరించిన ఎడల సదరు లైబ్రరీ ఆవరణలో విగ్రహం ఏర్పాటు చేయవచ్చును.

కావున కృష్ణా జిల్లా రచయితల సంఘం వారు కోరిన విధంగా తెలుగు తల్లి విగ్రహంను మహాత్మాగాంధీ రోడ్డులోని రామమోహన లైబ్రరీ నిర్వాహకులు అంగీకరించిన ఎడల సదరు లైబ్రరీ ఆవరణలో ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-140149/10)

4/82 - విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో 32వ డివిజను నందు గల విజయలక్ష్మి డ్వాక్వా గ్రూపు (Group No: 3212) లో డ్వాక్వా వర్కరుగా పని చేయుచున్నటువంటి శ్రీమతి బి.కాసులు మరియు క్రాంతి తెలుగు డ్వాక్వా గ్రూపు (Group No: 3208) నందు డ్వాక్వా వర్కరుగా పని చేయుచున్నటువంటి శ్రీమతి కె. నారాయణమ్మ ది.17-06-2011న ఉదయము పూట విధులు నిర్వహిస్తున్న సమయములో బెంజిసర్కిల్ సమీపమున నేషనల్ హైవేపై యాక్సిడెంటు జరిగి ది.17-06-2011న ఇరువురు డ్వాక్వా వర్కర్లు మరణించుట జరిగినది.

ఆ తదుపరి వారి కుటుంబ సభ్యులయిన శ్రీ బి.వెంకటేశ్వరరావు, H/o. కాసులు మరియు శ్రీ కె.జోయల్ S/o.నారాయణమ్మ వారు వారి కుటుంబమునకు ఎటువంటి ఆధారము లేదని అందుచేత వారికి మట్టి ఖర్చులు మరియు ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసినదిగాను మరియు మరణించిన వారి కుటుంబ సభ్యుల స్థానములో వారికి ఉద్యోగ అవకాశము కల్పించవలసినదిగా కోరియున్నందున,

వారి కుటుంబ సభ్యులయిన శ్రీ బి.వెంకటేశ్వరరావు, H/o. కాసులు మరియు శ్రీ కె.జోయల్ S/o.నారాయణమ్మ ఒక్కొక్కరికి రూ.2,000/-లు మట్టి ఖర్చుల నిమిత్తము, రూ.50,000/- ఎక్స్‌గ్రేషియా నిమిత్తము నగరపాలక సంస్థ జనరల్ ఫండు అక్కౌంటు నుండి ఓచరు నెం: 2198, 2199, 2200 మరియు 2201/7-2011(SBI) చెల్లించటము జరిగినది మరియు పై తెల్పిన కుటుంబ సభ్యులకు చనిపోయిన వర్కర్ల స్థానములో అదే గ్రూపు నందు డ్వాక్వా వర్కర్లుగా ఉద్యోగ అవకాశము కల్పించడము జరిగినది. అందుపై సదరు విషయము నందు ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనలను చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్15-129089/2011)

5/83 - విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు కాంట్రాక్టు క్లీనరుగా పనిచేయుచున్నటువంటి శ్రీ నంగనం శ్రీనివాసరావు ది.28-06-2011నాడు విధులు నిర్వహిస్తున్న సమయములో డంపరు బిన్ను మీద పడి మరణించుట జరిగినది.

ఆ తదుపరి మరణించిన క్లీనరు భార్య అయిన శ్రీమతి నంగనం ఆదిలక్ష్మి వారు వారి కుటుంబమునకు ఎటువంటి ఆధారము లేదని అందుచేత వారికి మట్టి ఖర్చులు మరియు ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసినదిగాను మరియు మరణించిన వారి కుటుంబ సభ్యుల స్థానములో వారికి ఉద్యోగ అవకాశము కల్పించవలసినదిగా కోరియున్నారు.

అందుపై శ్రీమతి నంగనం ఆదిలక్ష్మి వారికి రూ.7,000/-లు మట్టిఖర్చుల నిమిత్తము సంబంధిత కాంట్రాక్టరు నుండి ఇప్పించుట జరిగినది. మరియు రూ.50,000/-లు ఎక్స్‌గ్రేషియా నిమిత్తము నగరపాలక సంస్థ జనరల్ ఫండు అక్కౌంటు నుండి ఓచరు నెం: 2286/7-2011(SBI)

చెల్లించటము జరిగినది. అందుపై సదరు విషయము నందు ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనలను చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్13-131680/2011)

6/84 - ది.30-6-2011న జక్కంపూడి హౌసింగు ప్రాజెక్టునందు భూగర్భ డ్రైనేజి మెయింటినెన్సు చేయు సమయములో ప్రమాదవశాత్తు డ్రైనేజి మ్యాన్‌హోల్‌లో గ్యాసు వలన ఈక్రింది తెలిపిన ముగ్గురు వర్కర్లు చనిపోయినారు. వారు :

1) పెదాల శివ S/o. పెదాల సమ్మయ్య
2) సిందుపల్లి కామయ్య S/o. పెద్దకామయ్య
3) ప్రత్తిపాటి ఏనోబు S/o. పి.నాగేశ్వరరావు.

పైన తెలిపిన ముగ్గురిలో పెదాల శివ మరియు సిందుపల్లి కామయ్యలు ఇరువురు భూగర్భ డ్రైనేజి మెయింటినెన్సు నందు కాంట్రాక్టు పనివారుగా పనిచేయుచున్నారు. 3వ వారు అయిన ప్రత్తిపాటి ఏనోబు జక్కంపూడి హౌసింగు ప్రాజెక్టు ప్యాకేజి-3 కాంట్రాక్టరు అయిన M/s. సిరి ఎస్టేట్సు నందు సూపర్‌వైజరుగా పనిచేయుచున్నారు. మొదటి ఇరువురు డ్రైనేజీ లోపలకు దిగిన సందర్భములో గ్యాస్ వలన ప్రమాదవశాత్తు మరణించినారు, 3వ వారు అయిన ప్రత్తిపాటి ఏనోబు వారిని రక్షించుటకు మ్యాన్ హోల్‌లో దిగినారు. వారికి కూడా గ్యాస్ వలన ప్రమాదము జరగినది. వారిని హాస్పటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించినారు.

కావున సదరు విషయముపై కమీషనరు గారు ముగ్గురు వ్యక్తులకు కాంపన్‌సేషన్ ప్రకటించినారు. విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా ఒక్కొక్కరికి రూ.1,00,000/-, నగదు మరియు జక్కంపూడి ప్రాజెక్టు నందు పక్కా గృహము మరియు VMCలోని డ్వాక్వా గ్రూపు నందు చనిపోయినవారి కుటుంబములో ఒక్కరికి పనిచేయుటకు అవకాశము కల్పించుట.

కావున సదరు ముగ్గురుకు ప్రకటించిన కాంపెన్‌సేషన్ ఒక్కొక్కరికి రూ.1,00,000/-లు చొప్పున చనిపోయిన వారి భార్యల పేరున అనగా 1) పి.పార్వతి, భర్త: పెదాల శివ 2) ఎస్.నాగేశ్వరి, భర్త : సింధుపల్లి కామయ్య 3) పి. లావణ్య, భర్త: ప్రత్తిపాటి ఏనోబులకు ఇచ్చుట జరిగినది.

కావున సదరు విషయముపై తీసుకొనబడిన చర్యను ర్యాటిఫికేషన్ కోరుతూ కౌన్సిలు వారి ఆమోదము కొరకు వ్రాసిన ప్రియాంబులు చదవడమైనది. (Rc.E12-107580/08)

7/85- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు జి.ఓ.యం.యస్.నెం.192, తేది.23.4.10 (SER.WEL.I) ననుసరించి సర్వీసులో వుండి మరణించిన ఉద్యోగుల వారసులకు "Death Relief" (మట్టి ఖర్చులు) రూ.5,000/-ల నుండి రూ.10,000/-లకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసి యున్నందున, సదరు ఉత్తర్వులను విజయవాడ నగరపాలక సంస్థ నందు అమలుపర్చు నిమిత్తము రికార్డు చేయుటకుగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-117648/2010)

8/86- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.136, ది.29-06-2011 ననుసరించి కుటుంబ పింఛను పొందుచూ మరణించిన వారి వారసులకు "Death Relief" (మట్టి ఖర్చులు) రూ.10,000/-లు చెల్లించుటకు ప్రభుత్వము వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. ఈ ఉత్తర్వులు ది.29-06-2011న గానీ, తదుపరి గానీ సంభవించిన మరణములకు వర్తించును.

సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులను విజయవాడ నగరపాలక సంస్థ నందు అమలుపర్చు నిమిత్తము రికార్డు చేయుటకుగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-130131/2011)

9/87- విజయవాడ నగరపాలక సంస్థచే నగరములోని విద్యార్థుల కొరకు 206 ప్రాథమిక, 53 మాధ్యమిక, మరియు 18 ఉన్నత పాఠశాలలు నిర్వహించబడుచున్నవి. పాఠశాలలలో విద్యార్థులు మంచి శాతముతో ఉత్తీర్ణులు అగుచున్నారు. కావున నగరపాలక సంస్థ పాఠశాలలో విద్యార్థులు అధికముగా చేరుచున్నారు. దీని వలన అదనపు తరగతి గదులు, మరియు మౌళిక సదుపాయములు ఏర్పాటు చేయవలసి ఉన్నవి. కావున నూతనముగా 85 అదనపు తరగతి గదులు, 21 వంట గదులు, 222 టాయిలెట్స్, ఫర్నిచరు మరియు ఎలక్ట్రిఫికేషన్ కొరకు సుమారుగా రూ.540.00 లక్షలు కావలసియున్నది. ప్రస్తుతము కార్పోరేషన్ ఈ నిర్మాణములు చేపట్టుటకు బడ్జెట్ లేనందువలన తరగతి గదులు, వంట గదులు, ఫర్నిచరు ఏర్పాటు చేయుటకు రాజీవ్ విద్యా మిషన్ నుండి రూ.540.00 లక్షలు గ్రాంటుగా కోరుటకు కలెక్టర్, కృష్ణా జిల్లా వారి ద్వారా మంజూరు కొరకు వ్రాసిన ఆఫీసు నోటు కౌన్సిలు వారి ముందుంచడమైనది. (ఆర్.సి. యస్.ఇ.-11318/2004).

10/88- విజయవాడ నగరపాలక సంస్థలోని ఉన్నత పాఠశాలల్లో గల విద్యార్థులకు, కంప్యూటర్ శిక్షణ ఇచ్చుటకుగాను 1) సి.వి.ఆర్.జి. ఎం.సి. హైస్కూలు, 2) పి.ఎస్. ఎం.సి. గర్ల్స్ హై స్కూలు మరియు 3) యం.కె. బేగ్ ఎం.సి. హై స్కూళ్ళలలో "ఇ - లెర్నింగ్" సెంటర్‌లను ఏర్పాటు చేయడమైనది.

2011-12 విద్యా సంవత్సరమునకు అదనముగా మూడు "ఇ-లెర్నింగ్" సెంటర్‌లను ప్రారంభించుటకుగాను అవసరమైన చర్యలు తీసుకొనుట జరుగుచున్నది. అందుకుగాను 1) శ్రీ కొత్తా సుబ్బారావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల, 2) శ్రీ జి.డి.ఈ.టి. యం.సి. హెచ్. స్కూల్, పటమట, 3) ఏ.పి.ఎస్.ఆర్. యం.సి. హెచ్. స్కూలు, కృష్ణలంకలలో "ఇ-లెర్నింగ్" సెంటర్‌లు ఏర్పాటు చేయుటకు ఎంపిక చేయుట జరిగినది.

అందుపై, నగరపాలక సంస్థ కార్యాలయములో కమీషనర్ గారు, దాతలు, స్వచ్ఛంధ సంస్థలతో ఏర్పాటు చేసిన సమావేశము నందు, మానస ఛారిటబుల్ ట్రస్టు అను స్వచ్ఛంధ సంస్థ వారు నగరపాలక సంస్థ స్కూళ్ళకు, ఫర్నిచరు తదితరములు 2007వ సంవత్సరము నుండి అందజేయుచున్నామని మరియు 2010వ సంవత్సరములో నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన "ఇ-లెర్నింగ్ సెంటర్" లలో ఒకటయిన పి.యస్.యమ్. బాలికల నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలకు మానస ఛారిటబుల్ ట్రస్ట్ వారు 35 కంప్యూటర్లు, యల్.సి.డి. ప్రొజెక్టరు, స్క్రీన్ మరియు 3 స్ప్లిట్ ఏ.సి. మిషన్‌లు మొత్తముగా రూ.9.00 లక్షలు విలువ గలిగినవి ఉచితముగా అందజేసినామని తెలుపుచూ, అదే విధముగా ప్రస్తుతము నగరపాలక సంస్థ పాఠశాలల్లోని విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ నిమిత్తముగా నూతనముగా ఏర్పాటు చేయదలచిన "ఇ-లెర్నింగ్ సెంటర్" లలో ఒకటయినటువంటి శ్రీ కొత్తా సుబ్బారావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల, పూర్ణానందంపేటకు కూడా అవసరమైన కంప్యూటర్లు, ఫర్నిచరు మరియు ఏ.సి. మిషన్లు రూ.9.00 లక్షల విలువ గలిగినవి ఉచితముగా అందజేయుటకు సుముఖత తెలియజేయుచూ, సదరు "ఇ-లెర్నింగ్ సెంటర్" కు "మానస ఇ-లెర్నింగ్ సెంటర్" గా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు.

నగరపాలక సంస్థ ఏర్పాటు చేయుచున్న "ఇ-లెర్నింగ్ సెంటర్" కు అవసరమైన ఉపకరణములు అందించుటకుగాను మరింత మంది దాతలు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చుటకుగాను పూర్ణానందంపేటలోని శ్రీ కొత్తా సుబ్బారావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల యందు ఏర్పాటు చేయదలచిన "ఇ-లెర్నింగ్ సెంటర్" కు మానస ఛారిటబుల్ ట్రస్ట్ వారు పై తెలిపిన విధముగా రూ.9.00 లక్షల విలువ గల ఉపకరణములు అందచేసినచో "మానస - వి.యం.సి. ఇ-లెర్నింగ్ సెంటర్" గా నామకరణము చేయుటకుగాను, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.
(Rc.K3-120560/2011).

11/89- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, APSPDCL విజయవాడ వారు నెం.594/11 ది.25.7.11 గల లేఖలో జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి వ్రాయుచూ భారతీ నగర్, వెటర్నరీ కాలనీ మరియు పటమటలలో విధ్యుత్ వాడకం కమర్షియల్ మరియు నివాసం కొరకు ఉపయోగించుచున్నట్లు, సదరు ఏరియాలకు పాలిటెక్నిక్, గుణదల, ఆటోనగర్, యనమలకుదురు సబ్‌స్టేషన్స్ నుండి కరెంట్ సప్లై చేస్తున్నట్లు, పీక్ అవర్స్‌లో లోడు ఎక్కువగా వుంటున్నట్లు ఇందు నిమిత్తం సదరు ఏరియాలో కొత్తగా సబ్‌స్టేషన్స్ నిర్మించుటకు శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, వెటర్నరీ కాలనీ మరియు పటమట దర్శిపేటలలో అనువైన స్థలములు గుర్తించినట్లు సదరు స్థలములు వెంటనే అప్పగించవలసినదిగా కోరివున్నారు. ఇందుపై జిల్లా కలెక్టర్ గారు సమర్పించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, విజయవాడ నగరపాలక సంస్థ వారిచే ఈ క్రింద తెలిపిన విధంగా సబ్-స్టేషన్స్ నిర్మించుటకు స్థలములు కేటాయించబడినవి.

| వరుస సంఖ్య | సబ్-స్టేషన్ కొరకు ప్రతిపాదించిన స్థలము | సబ్ స్టేషన్ కొరకు విజయవాడ నగరపాలక సంస్థచే గుర్తింపబడిన స్థలము | స్థల విస్తీర్ణము | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | మొగల్రాజపురం | రెవెన్యూ వార్డు నెం.11 బ్లాకు నెం.4, ఎన్.టి.ఎస్. నెం.94 మొగల్రాజపురం ఏరియా | 918 చ.గ | సర్దుబాటు చేయబడిన ఎలక్ట్రికల్ బిల్లు రూ.1,28,52,000/- |
| 2 | మధురానగర్ | మధురానగర్ టైర్స్ కంపెనీ దగ్గర, మధురానగర్ | 1104 చ.గ | జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం పథకము క్రింద పునరావాసము కొరకు 18 మంది ఆక్రమణదారులకు కేటాయింపబడిన మొత్తము రూ.1,00,00,000/- |
| 3 | పటమటలంక | ఎన్.ఎస్.ఎం స్కూలు దగ్గర, దర్శిపేట, పటమట | 710 చ.గ | కేటాయించుటకు సిద్ధముగావున్నది |
| 4 | పాయకాపురం | పాయకాపురం పోలీస్ స్టేషన్ దగ్గర | 750 చ.గ | స్థలము కేటాయించబడినది |

పైన తెలిపిన స్థలములతోపాటుగా శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ మరియు 5 ఇతర ప్రాంతాలలోని స్థలాలను సబ్-స్టేషన్స్ నిర్మాణం నిమిత్తం ఈ క్రింద తెలిపిన విధంగా కేటాయించవలసినదిగా ఎ.పి.ట్రాన్స్‌కో వారు కోరియున్నారు.

| వరుస సంఖ్య | సబ్ స్టేషన్ కొరకు ప్రతిపాదించిన స్థలము | సబ్ స్టేషన్ కొరకు విజయవాడ నగరపాలక సంస్థచే గుర్తింపబడిన స్థలము | స్థల విస్తీర్ణము | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | భారతీ నగర్ | శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, పంట కాలువ ఎల్.పి. నెం.87/32, ఆర్.ఎస్.నెం.383/3బి(పి) & 383/2 బి | 535.80 చ.మీ | అప్రూవ్డ్ లే-అవుట్ యొక్క రిజర్వు చేయబడిన ఓపెన్ స్పేస్ |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | లోటస్ ల్యాండు మార్కు | లోటస్ ల్యాండ్ మార్కు నందు ఖాళీ స్థలము ఎల్.పి.నెం.4/2006 | 0-02 సెంట్లు | అప్రూవ్డ్ లే-అవుట్ యొక్క రిజర్వు చేయబడిన ఓపెన్ స్పేస్ |
| 3 | న్యూ రాజరాజేశ్వరిపేట | న్యూ రాజరాజేశ్వరిపేట నందు ఖాళీ స్థలము, ఎల్.పి. నెం.1/2001 | 1200 చ.మీ | అప్రూవ్డ్ లే-అవుట్ యొక్క రిజర్వు చేయబడిన ఓపెన్ స్పేస్ |
| 4 | కొత్తవంతెన సెంటర్ | ఏలూరు కాలువ ప్రక్కన క్రొత్తవంతెన సెంటరు దుర్గాపురం | 1200 చ.మీ | ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారి స్థలము కేటాయించుటకు వి.ఎం.సి. వారికి అభ్యంతరము లేదు |
| 5 | గులాబితోట | ఏలూరు కాలువ ప్రక్కన శ్రీ సాయిబాబా వీధి వద్ద | 1200 చ.మీ | ఇరిగేషన్ స్థలము ZDP రోడ్డు నందు ఉన్నది |
| 6 | బృందావన్ కాలనీ | బందరు కెనాల్‌కి ఎడమ ప్రక్క గట్టు | 880 చ.మీ | ZDP రోడ్డును మినహాయించి ఇరిగేషన్ స్థలమును బదలాయించుటకు తహాశీల్దారు (అర్బన్) వారికి కోరబడినది |

ఇందుపై పైన చెప్పబడిన 4 స్థలములను ఏ.పి.ట్రాన్స్‌కో వారికి కేటాయించి ఉన్నందున మరియు ఇప్పటికే దాదాపు రూ.50 కోట్ల విలువైన స్థలములు నగరము నందలి వివిధ ప్రాంతములలో సబ్ స్టేషన్ల కొరకు కేటాయించి యున్నందున అందుకు ప్రత్యామ్నాయముగా నగరపాలక సంస్థకు 20 ఎకరములను కేటాయించవలసినదిగా జిల్లా కలెక్టరు, కృష్ణా వారిని కోరగా కలెక్టరు గారు, సూపరింటెండింగ్ ఇంజనీరు, ట్రాన్స్‌కో, విజయవాడ వారికి గుణదలలో ఉన్న 20 ఎకరములు నగరపాలక సంస్థకు కేటాయించుటకు తమ సమ్మతిని తెలియచేయవలసినదిగా కోరియున్నారు. మరియు CMD, APSPDCL, తిరుపతి వారు లేఖ నెం.GGM/PRO/DE/PROJ/ADE-P2/D No.854/10, తేది. 25.6.2010 నందు నగరపాలక సంస్థ వారికి ప్రత్యామ్నాయముగా బదలాయించుటకు అనువైన స్థలమును గుర్తించవలసినదిగా S.E., APSPDCL, Vijayawada వారిని కోరియున్నారు. సదరు లేఖ ప్రకారము నగరపాలక సంస్థ అధికారులు మరియు ఏ.పి. ట్రాన్స్‌కో అధికారులు కలిసి, పరిశీలించి గుణదలలో ఉన్న పాత మరియు పాడైపోయిన భవనముల స్థానములో 5 ఎకరముల స్థలము అందుబాటులో ఉందని గుర్తించినారు.

ది.9.3.2011 గల ఈ కార్యాలయపు డి.ఓ.లేఖ నందు 20 ఎకరములు గానీ లేదా కనీసం 5 ఎకరములు గానీ విజయవాడ నగరపాలక సంస్థకు ఇవ్వవలసినదిగా వైస్ ఛైర్మెన్ మరియు మేనేజింగ్ డైరక్టరు, APSPDCL, హైదరాబాద్ వారిని కోరడమైనది.

కావున గుణదలలో నిరుపయోగముగా ఉన్న సదరు 5 ఎకరముల స్థలమును ఏ.పి. ట్రాన్స్‌కో నుండి విజయవాడ నగరపాలక సంస్థకు భూ బదలాయింపు చేసిన యెడల మిగిలిన 6 స్థలములను ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి సబ్-స్టేషన్స్ కొరకు ఏ.పి.ట్రాన్స్‌కో వారికి ఇచ్చుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచగా, కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.45, ది.17.3.11లో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

అయితే సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్, APSPDCL, Vijayawada వారు సబ్‌స్టేషన్స్ ఏర్పాటుకు 3 స్థలములను వెంటనే అప్పగించవలసినదిగా కోరివున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన పైన తెలిపిన స్థలములతో పాటుగా దర్శిపేటలోని స్థలము అప్పగించుచూ కౌన్సిల్ వారు నెం.45, ది.17.3.11 గల తీర్మానంలో ఆమోదించిన ప్రకారం ఎ.పి. ట్రాన్స్‌కో వారి స్థలము 20 ఎకరములు గానీ లేక కనీసం 5 ఎకరములు గానీ విజయవాడ నగరపాలక సంస్థకు అప్పగించు షరత్తుపై కాకుండా పై తెలిపిన కౌన్సిల్ తీర్మానము మార్పు చేయుచూ మార్కెట్ విలువ నిర్ణయించేసి అప్పగించుటకై ప్రభుత్వం వారికి ప్రతిపాదన పంపుటపై కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-101546/09)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.09-08-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/90- ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం ది.29.7.11గల లేఖలో తెలుగు వారి సాంస్కృతిక రాజధానిగా వాసికెక్కిన విజయవాడ నగరంలో తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణోద్యమంలో భాగంగా, తెలుగు ప్రజల ఐక్యతను ప్రతిఫలించే విధంగా నగరంలోని ముఖ్య కూడళ్ళలో ఒకచోట తెలుగు తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించుటకు అనుమతించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.81, ది.4.8.2011 గల తీర్మానములో మహాత్మాగాంధీ రోడ్డులోని రామమోహన లైబ్రరీ నిర్వాహకులు అంగీకరించిన ఎడల సదరు లైబ్రరీ ఆవరణలో ఏర్పాటు చేయుటకు ఆమోదించినారు.

కాని, ప్రధాన కార్యదర్శి, కృష్ణా జిల్లా రచయితల సంఘం వారి లేఖ తేది: 9-08-2011 వారు తెలుగు తల్లి విగ్రహమును రామమోహన గ్రంధాలయ ఆవరణ నందు ప్రతిష్ఠించుటకు సదరు గ్రంధాలయం వారు నిరాకరించినందున, తుమ్మలపల్లి కళాక్షేత్రం ఎదురుగా ప్రధాన గేటుకు ఎడమ వైపున గల ఖాళీ స్థలము నందు సదరు విగ్రహమును ఏర్పాటు చేయుటకు కోరియున్నారు.

యిందుపై తెలియజేయునది ఏమనగా జి.ఓ. యం.యస్. నెం.55 (TR & BD), తేది:8-04-2003 ప్రకారము ఏదైని రోడ్డు నందు లేదా రోడ్డు మార్జిన్ నందు విగ్రహము నెలకొల్పవలెనన్న సంబంధిత స్థానిక సంస్థల అనుమతితో జిల్లా కలెక్టరు వారి ఆధ్వర్యములోని స్టాట్యూ కమిటీ వారి ఆమోదము కొరకు పంపవలసియున్నది. కావున, కౌన్సిల్ వారి నిర్ణయము మరియు ఆమోదము కొరకు వుంచడమైనది.
(ఆర్.సి.జి1-140149/10)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

శ్రీ అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది.   -08-2011

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.04-08-2011న మరియు ది.09-08-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

### ది.04-08-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/79 - స్పెషల్ ఆఫీసర్ గారి సూచనల మేరకు ప్రతి నోటీసులో పూర్తి వివరములు ఇచ్చుట జరిగినది. ఆ డిమాండ్ నోటీసుల ప్రకారము ప్రాధమికముగా వచ్చిన డిమాండ్‌పై వచ్చిన అభ్యంతరములను పరిగణనలోనికి తీసుకొని తదుపరి వివరములు కౌన్సిల్ వారికి తెలియచేయవలసినదిగా తీర్మానించడమైనది.

2/80 - ఇన్‌స్పెక్షన్ చేసిన తదుపరి ఆమోదము కొరకు వుంచవలసినదిగా తీర్మానించడమైనది.

3/81 - రామమోహన లైబ్రరీ నిర్వాహకుల అంగీకారముతో విగ్రహమును ఏర్పాటు చేయుటకు ఆమోదించడమైనది.

4/82 నుండి 6/84 వరకు - ర్యాటిఫై చేయడమైనది.

7/85 మరియు 8/86 - రికార్డు చేయడమైనది.

9/87 - U.P. స్కూలు గదుల వరకు సర్వ శిక్షా అభియాన్‌లో మరియు హై స్కూలు స్థాయి గదులకు 2012-13 సం.మునకు R.M.S.A. కు ప్రపోజల్స్ పంపవలసినదిగా తీర్మానించడమైనది.

10/88 - ఆమోదించడమైనది.

11/89 - V.M.C. నకు సంబంధించిన స్థలములు ఇంతకు ముందు హేండోవర్ చేసిన స్థలములతోసహా హేండోవర్‌చేసి తదుపరి చర్య అనగా మార్కెట్ వ్యాల్యూ నిర్ణయముచేసి ప్రభుత్వము వారికి పంపవలసినదిగా తీర్మానించడమైనది.

### ది.09-08-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానము

1/90 - ఆమోదించడమైనది.

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు//